క్లుప్తంగా

మొక్కల పెంపకంలో శ్రద్ధ చూపండి



మొక్కలను నాటుతున్న రైల్వే సిబ్బంది

గిద్దలూరు రూరల్: మొక్కల పెంపకంలో ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ చూపాలని గిద్దలూరు రైల్వే స్టేషన్ మాస్టర్ షేక్ నాయబ్ రసూల్ అన్నారు. సేవ్ ద లైఫ్ ఆఫ్ మదర్ ఎర్త్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని రైల్వేస్టేషన్ ప్రాంగణంలో ఆదివారం మొక్కలను నాటే కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌పీఎఫ్ ఏఎస్సై హనుమారెడ్డి, సిబ్బంది శ్రీనివాసరావు, శేషయ్య, నాయబ్ రసూల్, బుకింగ్ సూపర్‌వైజర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

విజయవాడ తరలిన డీలర్స్ అసోసియేషన్



విజయవాడకు తరలిన దొనకొండ డీలర్లు

దొనకొండ: రాష్ట్ర రేషన్ డీలర్ల మహాసభకు దొనకొండ డీలర్ల అసోసియేషన్ వారు ఆదివారం విజయవాడకు తరలివెళ్లారు. డీలర్స్ కమిషన్ పెంపుదల, ఎండీయూ ఆపరేటర్లను తీసివేయాలని, డీలర్స్‌కు సెక్యూరిటీ తదితర అంశాలపై జరుగు మహాసభకు వెళ్లారు.

పోలేరమ్మకు ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో పోలేరమ్మ తల్లి

మార్కాపురం టౌన్: పట్టణ శివారులోని అల్లూరి పోలేరమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి మూలవిరాట్‌ను ఆలయ అర్చకుడు వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చన, అభిషేకాలు, పూజలు చేశారు. ఆలయ ఆవరణలో పుట్ట, నాగశిలలకు మహిళలు పూజలు చేశారు.పొంగళ్లు పెట్టి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఏర్పాట్లను ఆలయ ఈవో చెన్నకేశవరెడ్డి, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది శ్రీధర్‌రెడ్డి, తదితరులు పర్యవేక్షించారు.

ఇంటర్ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

త్రిపురాంతకం: మండలంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో ఇంటర్ సీట్ల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్స్‌పాల్ మధురవాణి తెలిపారు. త్రిపురాంతకం మండలం దూపాడు గురుకుల పాఠశాలలో ఇంటర్ హెచ్ఈసీ, సీఈసీలో మొదటి సంవత్సరం చేరే విద్యార్థినులకు అవకాశం ఉందన్నారు. ఈనెల 24 నుంచి 26వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

కొనకనమిట్ల: మండలంలోని పెదారికట్ల గ్రామ సచివాలయ పరిధిలోని గొంటువానిపల్లి, మూలెవారిపల్లి గ్రామాల్లో సోమవారం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు హాజరుకావాలని ఆదివారం ఓ ప్రకటనలో కోరారు.

ముదిరాజ్‌లను బీసీ- ఏలో చేర్చాలి

గిద్దలూరు రూరల్: పట్టణంలోని జ్యోతిరావు పూలే పార్కు ఆవరణలో ఆదివారం నిర్వహించిన ముదిరాజ్ సంఘ సమావేశంలో ముదిరాజ్‌లను బీసీ– ఏగా మార్చాలని ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పందిళ్లపల్లె శ్రీనివాసులు కోరారు. ఆయన మాట్లాడుతు ముదిరాజ్‌లను బీసీ– డిగా ఉంచడం సరైన పద్దతి కాదన్నారు. సంఘ గౌరవ అధ్యక్షుడు పందిళ్లపల్లె వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యదర్శి నక్కనబోయిన ప్రభుదాస్, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ

ముండ్లమూరు: వైఎస్సార్ సీపీ నాయకులు మద్దిశెట్టి శ్రీధర్ పుట్టిన రోజు సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం పండ్లు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ మండల ఎస్సీ నాయకులు పాలెపోగు డగ్లస్ రోగులకు ఆరు రకాల పండ్లు అందించారు.

వైభవంగా రుద్రాభిషేకం



ప్రత్యేక అలంకరణలో కోటా సత్యమాంబదేవి



సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో భక్తులు

త్రిపురాంతకం: శ్రీ బాలాత్రిపుర సుందరీదేవి, శ్రీపార్వతి సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి ఆలయాల వద్ద శ్రీసత్యసాయి సేవ సంస్థల ఆధ్వర్యంలో ప్రత్యేక మహన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని ఆదివారం నిర్వహించారు.

త్రిపురాంతకం ఆలయాల వద్ద సత్యసాయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా సత్యసాయి భక్తులు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, గోమాత పూజ నిర్వహించారు. కదంబ వనం మొక్కలు నాటే కార్యక్రమం, త్రిపురాంతకంలో నగర సంకీర్తన ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి సాయి భక్తులు పాల్గొన్నారు. అన్నప్రసాదాలను ఏర్పాటు చేశారు.

కోటా సత్యమాంబదేవికి ప్రత్యేక పూజలు

బేస్తవారిపేట: మండలంలోని గొట్టమిండ్లు కోటా సత్యమాంబదేవి, బేస్తవారిపేట, పాపాయిపల్లె గ్రామాల్లోని పోలేరమ్మ ఆలయాల్లో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కోటా సత్యమాంబదేవి ఆలయంలో అమ్మవారికి అర్చనలు, సహస్ర నామ పూజలు, కుంకుమ పూజలు, అఖండహారతి పూజలు చేశారు. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు.



త్రిపురాంతకంలో సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రుద్రాభిషేకం

అన్నివర్గాల అభ్యున్నతే లక్ష్యం



నర్శిరెడ్డిపల్లిలో బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే అన్నా

- ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు

కంభం: రాష్ట్రంలో రైతులు, బడుగు బలహీన వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని నర్శిరెడ్డి పల్లి, మదారుపల్లిలో ఎమ్మెల్యే పర్యటించారు. ఓ వైపు జోరుగా వర్షం కురుస్తున్నా ఎమ్మెల్యే ప్రతి గడప వద్దకు వెళ్ళి ప్రజలతో మాట్లాడి వారికి అందుతున్న సంక్షేమ పథకాల పై ఆరాతీశారు. స్థానిక నాయకులు ఎమ్మెల్యేను శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత ఉండి సంక్షేమ పథకాలు పొందని వారుంటే జగనన్న సురక్ష, జగనన్నకు చెబుదాం కార్యక్రమాల ద్వారా పొందవచ్చన్నారు. నర్శిరెడ్డిపల్లి సర్పంచ్ పిడతల సునీతా రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కొత్తపల్లి జ్యోతి, సర్పంచులు నాగార్జునరెడ్డి, ఓంకారం, సుభద్ర, ఉప సర్పంచి జింకా రాధిక, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, సబ్బసాని సాంబశివారెడ్డి, జింకా మధు, పద్మజారెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీనారాయణ, గంగారపు క్రిష్ణ, జకీర్ పాల్గొన్నారు.

జెడ్పీ నిధులతో తాగునీటి చెరువు అభివృద్ధి



చెరువులో పైపులైను ఏర్పాటు చేస్తున్న దృశ్యం



పైపులు లైను ఏర్పాటుకు తీసుకెళుతున్న కూలీలు

యకురిచేడు: తాగునీటి చెరువు అభివృద్ధి కోసం జిల్లా పరిషత్ గ్రాంటు పదిలక్షలతో పనులు చేపడుతున్నట్లు జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి తెలిపారు. తాగునీటి సమస్యను వివరించగానే పది లక్షల నిధులను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మంజూరు చేశారని తెలిపారు. ప్రజల సమస్యల పట్ల వెంటనే స్పందించి మీకు మేమున్నామంటూ బూచేపల్లి కుటుంబం సహకారమందించేందుకు అన్ని వేళలా సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. నాగార్జునసాగర్ కాలువ నుంచి నేరుగా ఫిల్టర్ బెడ్‌లకు నీరు సరఫరా జరిగేలా పైపులైను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చెరువు నిండుగా నీరు నిల్వ చేసుకుని, కాలువకు నీరు వచ్చినంతకాలం నేరుగా ఫిల్టర్ బెడ్‌లకు వినియోగించుకోవటం, కాలువకు నీరు రాని సమయంలో చెరువులోనీరు వినియోగించుకునేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అలా చేయటం వలన నీటి దుర్వాసన, కలుషితాన్ని కొంతమేర తగ్గించవచ్చని, ఫిల్టర్ చేయటం ద్వారా నూరు శాతం నీటిని శుద్ధి చేసి ఇవ్వవచ్చన్నారు. చెరువుకట్ట పటిష్టపరచటం, చెరువు కట్టపై కంపచెట్లు తొలగించటం, చెరువు వద్ద విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేయటం వంటి పనులు చేపట్టినట్లు తెలిపారు. తాగునీటి సమస్య పట్ల స్పందించి నిధులు మంజూరు చేసిన బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ శాసన సభ్యుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.

విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి పరాకాష్ట!

- ఒకే ప్రదేశంలో విద్యుత్ తీగ తగిలి జూనియర్ లైన్‌మన్, 4 గేదెలు, 2 కుక్కలు మృతి
- కంభాలపాడు–ఓబులక్కపల్లి పొలాల్లో వరుస ప్రమాదాలు
- నిమ్మకునీరెత్తినట్టుగా విద్యుత్ శాఖ అధికారులు



విద్యుత్ తీగ తగిలి మృతి చెందిన గేదె

పొదిలి రూరల్: ఒకే చోట వరుస విద్యుత్ ప్రమాదాలు సంభవిస్తున్నా సమస్యను పరిష్కరించకుండా విద్యుత్ శాఖ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. విద్యుత్ శాఖ సిబ్బంది ఒకరు, కొన్ని పశువులు మృతి చెందినా ఆ శాఖ అధికారుల్లో చలనం లేకపోవడంపై తీవ్ర స్థాయిలో విమర్శలొస్తున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. ఇటీవల పొదిలి మండలంలోని కంభాలపాడు–ఓబులక్కపల్లి పొలాల్లో విద్యుత్ తీగల మరమ్మతులు చేసేందుకు వెళ్లి జూనియర్ లైన్‌మన్ దుర్మరణం చెందారు. అదే ప్రాంతంలో విద్యుత్ లైన్ తెగిపడటంతో ఓబులక్కపల్లె రైతుకు చెందిన మూడు గేదెలు మృతి చెందాయి. విద్యుత్ తీగ తెగి 20 రోజులైనా ఆ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో అదే ప్రదేశంలో శనివారం నందిపాలెం గ్రామానికి చెందిన దోర్నాల రమణమ్మకు చెందిన మరో గేదె, రెండు కుక్కలు చనిపోయాయి. దీంతో కంభాలపాడు, ఓబులక్కపల్లి, నందిపాలెం రైతులు, పశువుల కాపరులు ఆ ప్రదేశానికి వెళ్లాలంటేనే భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తెగిపడిన విద్యుత్ తీగను వెంటనే తొలగించి, మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

అడగకుండానే అన్ని వరాలు



గడప గడపలో బుక్ లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే కేపీ

- పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు
- ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి

కొనకనమిట్ల: రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని పెదారికట్లలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కి దాసరి ఏడుకొండలుతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాల అమలును వివరిస్తూ ప్రజల నుంచి స్పందన రాబట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ కావాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్న రావాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో సుమారు 95 శాతానికిపైగా అర్హులకు పథకాల వలన లబ్ధి చేకూరిందన్నారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని అన్నారు.

గడపగడపలో నీరాజనం

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వచ్చిన పార్టీ నాయకులకు, అధికారులకు ప్రజలు నీరాజనం పలికారు. స్థానిక పార్టీ నాయకులు మూలె రాంబాబు, జి.ఓబులరెడ్డి, మద్దూరి కొండారెడ్డి, ఎదురు కొండారెడ్డి, పార్టీ నాయకులు, మహిళలు పెద్దెత్తున పాల్గొని పూలతో అపూర్వ స్వాగతం పలికారు. మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ కామసాని వెంకటేశ్వరరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, కల్లం దిబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ ఉడుముల రామనారాయణరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి చిరుగూరి కోటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు నుసుం బాలచంద్రుడు, ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి, సచివాలయ ఉద్యోగులు, స్థానిక పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



నాయకులకు పూలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

జేఈఈ ర్యాంకర్‌కు ఎమ్మెల్యే సన్మానం



మణీందర్ రెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే కేపీ

తర్లుపాడు: జేఈఈ అడ్వాన్స్‌లో 10వ ర్యాంకు సాధించి తర్లుపాడుకు మంచిపేరు తెచ్చిన యక్కంటి మణీంధర్‌రెడ్డిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని గొల్లపల్లి గ్రామంలో మణీంధర్‌రెడ్డిని కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, పార్టీ కన్వీనర్ మురారి, ఎంపీటీసీ పార్వతి రమేష్‌రెడ్డి, సర్పంచ్ రామిరెడ్డి, పోతలపాడు సర్పంచ్ గాయం శ్రీనివాసరెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ కె.సత్య నారాయణరెడ్డి, నాయకులు వెలుగొండారెడ్డి, మల్లారెడ్డి, ఎబినేజర్, భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు రంగారెడ్డి, కశెట్టి జగన్‌బాబు, విద్యార్థి తలిదండ్రులు శ్రీనివాసరెడ్డి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి



టీమ్ జగన్ సభ్యులకు ప్రశంస పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే కేపీ

మార్కాపురం టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సూచించారు. మార్కాపురం నియోజకవర్గ 'టీమ్ జగన్' సభ్యులకు పార్టీ కార్యాలయం నుంచి వచ్చిన ప్రశంస పత్రాలను ఆదివారం క్యాంపు కార్యాలయంలో అందించారు. ఆయన మాట్లాడుతూ అమ్మఒడి, ఆసరా, జగనన్న వసతి దీవేన, విద్యా దీవెన, రైతు భరోసా, చేయూత, చేదోడు, జగనన్న గోరుముద్ద తదితర పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయాలని టీమ్ సభ్యులకు సూచించారు. ఇప్పటి వరకూ బాగా పనిచేశారని వారిని ప్రశంసించారు. కార్యక్రమంలో కొలగట్ల శివారెడ్డి, ఎస్ఎన్ శ్రీనివాసరెడ్డి, మహబూబ్ బాషా, ఆయూబ్, గోపిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, మూల యల్లారెడ్డి, నాలి రజనీ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ముఖ్యం



మొక్కలు నాటుతున్న ఏఎస్‌ఐ క్రాంతికుమార్

దొనకొండ: పచ్చదనం కోసం మొక్కలు నాటి పర్యావరణ, భూమాత ప్రాణాన్ని కాపాడాలని రైల్వే ఏఎస్‌ఐ క్రాంతికుమార్ ఆకాంక్షించారు. ఆదివారం గుంటూరు రైల్వే డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ (డీఎస్‌సీ) సత్యహరిప్రసాద్, అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్ (ఏఎస్‌సీ) శైలేస్ కుమార్ ఆదేశాల మేరకు దొనకొండ రైల్వే ఆర్‌పీఎఫ్ కార్యాలయంలో సుమారు 100 మొక్కలు నాటారు. మొక్కల వలన పచ్చదనమే కాక వర్షాలు సకాలంగా కురుస్తాయని క్రాంతికుమార్ తెలిపారు. పీడబ్ల్యూ సెక్షన్ ఇంజనీర్ పి.ఉమా మహేశ్వరరావు, ఎస్ఎం అంజనీకుమార్, రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా శ్రీధర్ పుట్టిన రోజు వేడుకలు



శ్రీధర్‌ను సన్మానిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

దర్శి: పట్టణంలో వైఎస్సార్ సీపీ నాయకుడు మద్దిశెట్టి శ్రీధర్ పుట్టిన రోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గడియార స్తంభం సెంటర్‌లో రాత్రి పూట స్టేజీ ఏర్పాటు చేసి పాటలు డాన్స్‌తో ఉత్సాహంగా వైఎస్సార్ సీపీ నాయకుల సమక్షంలో మద్దిశెట్టి శ్రీధర్ కేకులు కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. వైఎస్సార్ సీపీ నాయకులు పూల మాలలు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. షిర్డీ సాయిబాబా వృద్ధాశ్రమం, వెంకటరమణ వృద్ధాశ్రమం, కాశీనాయన సత్రాల్లో అన్నదానం చేశారు. పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

దశపర్ని ద్రావణంతో చీడపీడల నివారణ



దశపర్ని ద్రావణం తయారీపై అవగాహన కల్పిస్తున్న మాస్టర్ ట్రైనర్

ముండ్లమూరు: గ్రామాల్లో ఉచితంగా దొరికే వివిధ రకాల ఆకులతో దశపర్ని ద్రావణం తయారు చేసుకోవచ్చని ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ ప్రభాకర్ అన్నారు. పోలవరంలో ఆదివారం దశపర్ని ద్రావణం తయారీపై మహిళా రైతులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో దొరికే వేపాకు, ఉమ్మెత్త, జిల్లేడు, కానుగ, దోస, నేరేడు, బొప్పాయి, జామ , కాకార తదితర ఆకులను దంచి ఆవుమూత్రం, ఆవుపేడ, 10 కేజీల చొప్పున సేకరించాలన్నారు. వీటిని తగిన మోతాదులో నీటిలో కలియబెట్టి 41 రోజులు మరిగాక దశపర్ని ద్రావణం సిద్ధమవుతుందని చెప్పారు. తద్వారా తక్కువ ఖర్చుతో చీడపీడలను నివారించాలని తెలిపారు. యూనిట్ ఇన్‌చార్జ్ ఎం. అనిత, ఐసీఆర్పీలు రాజశేఖరరెడ్డి, అంజలి, అరుణ నాగసు భాషిణి, రైతులు పాల్గొన్నారు.

మణిపూర్ అఘాయిత్యాలు ఆపాలి



పొదిలిలో ఎస్సైకి వినతి పత్రం ఇస్తున్న క్రైస్తవులు



ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

దర్శి: మణిపూర్‌లో అఘాయిత్యాలు వెంటనే ఆపాలని, శాంతిని పునరుద్ధరణ చేయాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి తాండవ రంగారావు అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద గాంధీజీ విగ్రహం నుంచి గడియార స్తంభం వరకు క్యాండిల్ నిరసన ఆదివారం జరిగింది. ఈసందర్భంగా రంగారావు మాట్లాడుతూ ఈశాన్య రాష్ట్రం అయిన మణిపూర్‌లో ఆర్ఎస్ఎస్ సంఘం మెజారిటీ మైతేయి గిరిజన తెగకు అండగా ఉండి మైనార్టీ కుకీ తెగపై మారణ హోమం జరుపుతోందని చెప్పారు. అల్లర్లను అరికట్టాల్సిన బీజేపీ ప్రభుత్వం మైతేయి అల్లర్ల మూకల పక్షం వహించి ఘటనలను బయట ప్రపంచానికి తెలియకుండా ఇంటర్నెట్ నిషేధించిందని తెలిపారు. రాష్ట్రం రావణ కాష్టంగా మారిందని అక్కడి ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 80 రోజులుగా రెండు ఘర్షణల మధ్య 350 మంది మృతి చెందడం, 387 చర్చిలు కూల్చడం, కాల్చివేయడం జరిగిందని ఆరోపించారు. సీపీఎం అనుబంధ సంఘాల నాయకులు సందు వెంకటేశ్వరరావు, కేవీ పిచ్చయ్య, ఉప్పు నారాయణ, ఈమని నాగేశ్వరరావు, ఆన్‌సామ్యూల్, లక్ష్మి, రంగమ్మ, పద్మావతి, గోగు వెంకయ్య, ఆదినారాయణ, మున్నా, రంగనాయకులు, బాషా పాల్గొన్నారు.

మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలి

పొదిలి రూరల్: మణిపూర్‌లో క్రైస్తవులు, క్రైస్తవ ఆలయాలు, స్త్రీలపై దాడులను అరికట్టి శాంతి నెలకొల్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆదివారం పొదిలిలో క్రైస్తవులు ర్యాలీ నిర్వహించారు. విశ్వనాథపురంలోని సెంటినరీ తెలుగు బాప్టిస్టు చర్చి నుంచి పోలీసు స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం ఎస్సై మల్లికార్జున్‌కు వినతి పత్రం అందజేశారు. మతం మంచిని, మానవత్వాన్ని పెంచాలే కానీ, మారణ హోమం, హింసను ప్రేరేపించేదిగా ఉండకూడదని క్రైస్తవ సంఘం నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సురేష్‌కుమార్, వసంతకుమార్, రవీంద్రబాబు, శ్యామ్‌కిరణ్, పలువురు మహిళలు పాల్గొన్నారు.

మానవతా సంస్థ సేవలు అభినందనీయం

- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె



చైతన్య రథం వద్ద జంకె వెంకటరెడ్డి తదితరులు

మార్కాపురం: మానవతా స్వచ్ఛంద సంస్థ అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సంస్థ ఆధ్వర్యంలో డి.శంకర్‌రెడ్డి జ్ఞాపకార్థం, షిరిడీసాయి ఎలక్ట్రికల్ సహకారంతో సుమారు రూ.7.50 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన శాంతి రథంను జంకె వెంకటరెడ్డి ద్వారా సంస్థ సభ్యులకు అందించారు. జంకె మాట్లాడుతూ.. సేవా కార్యక్రమాలు మరితం విస్తృతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, రామచంద్రారెడ్డి, పీవీ కృష్ణారావు, ఆర్‌కెజె నరసింహం తదితరులు పాల్గొన్నారు.